# సెంటర్ సెన్సేషన్

పెళ్ళయిన మగాడికి పరాయి ఊరు వెళ్ళగానే వయసు పదేళ్ళు తగ్గుతుంది. యవ్వనం రెట్టింపవుతుంది. శరీరం కొత్తరుచులు కోరుకుంటుంది.

కుశలవరావు హైదరాబాద్‌లో కంప్యూటర్ కార్పొరేషన్‌లో పని చేస్తుంటే ఆ కంపెనీవాళ్ళు కృట పన్నినట్లు అతన్ని ఢిల్లీ పంపేసారు ట్రైనింగ్‌కోసం. కుశలవరావు పెళ్ళాం పురిటికెళ్ళి నాలుగు నెలలైంది. అలాంటప్పుడు పరాయి వూరు పంపడమంటే అంతేకదా! నాలుగునెలల విరహం, పైగా పదేళ్ళు తగ్గించే పరాయి వూరు అందులో ఢిల్లీ.

ఇడ్లీ, సాంబారు, కాఫీ, మజ్జిగ అన్నం తప్పకుండా దొరికే ప్రదేశం కరోల్‌బాగ్. అక్కడకు చేరాడు కుశలవరావు. అప్పటికే అక్కడ ట్రైనింగ్ మీద మరో సీనియర్ వున్నాడు. కురువృద్ధుడిలాంటి అతను కుశలవరావు బయటకెడుతూ వుంటే అన్నాడు—

"అబ్బాయి కుశలవా ఆదివారం ప్రొద్దునే బయలుదేరావు"

"ఏం లేదు ఊరికే ఊరు చూద్దామని ...

"అలాగే చూడు ... నీ ఆరోగ్య రీత్యా ఇక్కడ కొన్ని సూత్రాలు పాటించాలి... మర్మంగా నవ్వుతూ అన్నాడు ఆ సీనియర్.

"మొదటిది పంజాబీ అమ్మాయిలు చాలా బలంగా వుంటారు. అందంగా వుంటారు. నువ్వు ఆంధ్రా వాడివని తెలిస్తే ఆడించేస్తారు. నువ్వు తెలుగువాడివని చెప్పకు. రెండు డబ్బులు ఎక్కువ పట్టుకెళ్ళకు. దోచేస్తారు. డబ్బు తీసుకున్నా ఫలం దక్కకుండా చేస్తారు. జాగ్రత్త. వీళ్ళకు నోటి దురుసెక్కువ. తిడతారు. పౌరుషం తెచ్చుకోకు. అసలుకన్నా వడ్డీ ఎక్కువన్నట్లు నీచేత దీనికని దానికనీ తెగ ఖర్చు పెట్టిస్తారు. పగలు ఇక్కడా అక్కడా తిరుగు. ఫర్వాలేదు. రాత్రి ఇరుక్కుంటావ్.

ఇలాటి టెన్‌కమాండ్‌మెంట్స్ అడక్కపోయినా నూరిపోసి పంపించాడు కుశలవరావుకి.

సీనియర్ తన మనసులో వూహాని పసిగట్టినందుకు సిగ్గుపడిపోయాడు కుశలవరావు.

హాలిడే టిక్కెట్టు తీసుకుని కన్నాట్‌ప్లేస్, ప్లాజా, గోల్‌మార్కెట్, ఆర్యసమాజ్ మందిర్, బుద్ధపూర్ణిమ పార్కు, రామకృష్ణాపురం తిరిగాడు. తిలక్‌నగర్, రాజేరీ గార్డెన్స్, హౌస్‌కాస్ తిరిగాడు.

గోధుమరంగులో నిగనిగ లాడుతూ పొంకంగా ఉన్న అమ్మాయిలు కుశలవరావు భుజాలకు రాసుకుంటూ నిలబడితే లోపల్నించి పెగలుచిమ్మాడు.

## గంటి రమాదేవి

# ది స్ట్రేంజర్స్

ఆశవున్నా భయంతో ఎవరినీ పలకరించలేదు.

తిరిగి తిరిగి సూపర్ మార్కెట్టు దగ్గరకొచ్చేసరికి మధ్యాహ్నం అయింది. దగ్గర్లో వున్న చిన్న హోటల్లో ఛోలే, రొట్టె తిని టీ తాగి బయటకు వచ్చాడు.

బస్టాండు దగ్గరకొచ్చి ఇప్పుడేం చేయడమా అని ఆలోచిస్తూ నిలబడ్డాడు. చెవి దగ్గరగా వీణ ఆఖరి మెట్టుమీద వేలుతో సన్నగా మీటగా వచ్చే ధ్వని వినిపించి వెనక్కు తిరిగాడు.

గులాబీ రంగు చుడీదార్ బిగుతుగా వున్న అదే రంగు పైజామా, పూలు కుట్టిన పైబట్ట వత్తుగా వున్న నల్లటి జుట్టు. వెనక్కు దువ్వి చక్కాల్లాటి కళ్ళకు సన్నటి కాటుక పార దిద్ది తలలో ఎర్రగులాబీ పెట్టి నిలబడ్డ అమ్మాయిని చూసి కుశలవరావు అదిరిపడ్డాడు.

పాలరాయిలో నునుపు, జున్నుముక్క లోని మెత్తదనం కనిపించే ఆ ముఖానికి కళ్ళక్రింద ఎర్రటి రోజ్ అద్దింది.

"మీరు బెంగాలీలా? అడిగిందామె హిందీలో. బస్టాండులో ఫలానా చోటికి వెళ్ళాలి బస్సు నెంబర్ చెప్పమనో లేదా ఫలానా నెంబర్ బస్సు ఇక్కడ ఆగుతుందా అనో అడుగుతారు సాధారణంగా. కుశలవరావుకు ఆ అమ్మాయి వేసిన ప్రశ్న వింతగా వుంది.

వృద్ధ ఉద్యోగి (సీనియర్) చెప్పిన కమాండ్‌మెంట్ గుర్తుకువచ్చింది. దిగ్గరగా అన్నాడు తిరిగి హిందీలో.

"బెంగాలీ హా...హా బెంగాలీ మషాయ్..."

"అనుకున్నాను కళ్ళలో ఆ చురుకుతనం ఇంటలెక్టు ప్రతిఫలించే ఆ మదురు, ముఖవర్చస్సు నా ఊహ కరెక్టే. స్పష్టంగా ఆమె ముఖంలో కనిపించే ఆనందానికి తన గుణగణాలను పొగుడ్తూన్న ఆ అమ్మాయిని చూడగానే కుశలవరావు గొప్ప థ్రిల్‌గా ఫీలయ్యాడు.

"మీరు"

" నా పేరు మేనకా ప్రీతమ్ పంజాబీ..."

"మీ అందం ఆకర్షణా చూసిన తర్వాత మీరు పంజాబీ అని ముందే ఊహించాను. అవును. మీరెక్కడికి వెళ్ళాలి.?"

"అలా పాలికాబజారు వైపు... వస్తారా? ఈ సన్‌డేస్ భలే వినుగు.

మరో గంటసేపు ఇద్దరూ కలిసి నడిచారు. వాటర్ ఫౌంటెన్ల దగ్గర పుచ్చకాయ మిరియం పొడి కలిపిన ముక్కలు తిన్నారు.

సాయంత్రం మూడున్నర గంటల సమయంలో ప్రీతమ్ అంది.

"మనం ఏదైనా రూము తీసుకుందాం"

కుశలవరావు బుర్రలో రెడ్‌సిగ్నల్ వెలిగింది.

సీనియర్ చెప్పిన కమాండ్‌మెంట్స్ గుర్తుకువచ్చాయి.

"ఖర్చయినా ఫర్వాలేదు. మొత్తం తన ఆస్తంతా ఇచ్చినా మనవైపు ఇటువంటి అమ్మాయి దొరకదు. ఒకదానికి పళ్ళెత్తు. ఇంకోదానికి ముక్కు బాగుండదు. అయినా పైకేమీ అనకూడదు. అంటే కోపం." ఈ అవకాశం విడవకూడదు. సీనియర్ మాటలకేంగాని...


"ఏమిటలా చూస్తున్నారు"

కుశలవరావు ఆమెకు చిన్న పరీక్ష పెట్టదలచాడు.

"రూమా ఇప్పుడెలా దొరుకుతుంది. రెండు మూడొందలుంటుంది. అయినా నాకు వేరే రూముంది."

ప్రీతమ్ నవ్వి అంది— "డబ్బు గురించి బెంగొద్దు. నడవండి."

"అలహాబాద్ సింధ్ బ్యాంకు సందులో ఒక మంచి హోటల్లో ప్రీతమ్ గది తీసుకుంది. తనే డబ్బిచ్చింది.

పెద్దలకు  మాత్రమే

**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు**

కుశలవరావుకు ఆశ్చర్యంగా వుంది. ఏమిటది వ్యాపారం చేసుకునే (ఖచ్చితంగా అదే అనుకున్నాడు కుశలవరావు లేకపోతే చొరవగా ఎందుకు పలకరిస్తుంది — గదెందుకు తీసుకో మంటుంది) అమ్మాయి డబ్బు తనకెందుకిస్తుంది? ఇదంతా వడ్డీలో తీసుకుంటుంది గామోసు.

చల్లటి ఏసి గదిలో కుశలవరావు ప్రీతమ్ సరసన ఇబ్బందిగా కదుల్తున్నాడు.

బాబూ మషాయ్ మెత్తగా మత్తుగా పిలిచింది ప్రీతమ్. పట్టపగలులా ఉన్న గది చీకటిగా మారింది. కుశలవరావుకు అప్పుడర్థమైంది. ప్రీతమే చొరవ తీసుకుంటోంది. సీనియర్ చెప్పిన కమాండ్‌మెంట్స్‌లో ఇది వుందా...

లైటు కావాలా... కొందరికి లైటుండాలి...

చీకట్లో ప్రీతమ్ గొంతు మంద్రంగా వినపడింది.

చప్పున గుర్తొచ్చింది. చీకట్లో మొక్కుబడిగా చదివే చదువులో ఎంత సార్థకత వుంటుంది. అలాగే యవ్వనం ప్రసాదించిన ఈ దివ్యానుభూతి కూడా అలా ఇక్కడ జరగకూడదు.

కుశలవరావు ధైర్యం కూడగట్టుకుని అన్నాడు.

"ఈ దీపకాంతిలో దేవతావస్త్రాలు కట్టుకున్న నీ అందం చూడాలని వుంది"

"యూ సిల్లీ నాకూ అలాంటి కోరికే వుంది. మా బెంగాలీబాబును కళ్ళారా చూడాలి..."

చీకట్లో ప్రీతమ్ చేతులు చకచకా తన పని చేసుకుపోయాయి. కొన్ని క్షణాల్లో కుశలవరావుకు తెలిసిపోయింది. చీకటి వలువలు తప్ప తన వంటిమట్టుట్టా ఏమీలేదని.

"ఇప్పుడు లైటు వేయనా" అడిగింది ప్రీతమ్.

నన్ను నేను చూసుకోవడానికి అయితే అక్కర్లేదు కుశలవరావు మాట పూర్తి కాకమునుపే లైటు వెలిగింది.

లైటుకాంతిలో ఒక్కసారి రెండు గొంతుకలు ఆశ్చర్యంగా ఆనందంగా అరిచాయి.

"మైగాడ్ వాట్ ఏ బ్యూటిఫుల్ బాడీ స్వచ్ఛమైన ఒక్క చిన్న మచ్చయినాలేని నునుపైన పొందికైన శరీరం. నున్నని భుజాలు, సన్నగా మెలిదిరిగిన మెడ, పొగరుగా సవాలు చేస్తున్నట్టు అమాయకంగా చూస్తున్నట్టు ఎటూ తేల్చుకోలేని ఎద ఎత్తులు. నున్నటి లోయలోకి జారిపోయే పాలరాతి కొండలా పొత్తికడుపు...

కళ్ళు జిగేల్మనే ఆ అందం విలువ అనన్యం... అందునా అయాచితంగా లభించబోతూ వుంది.

మరి సీనియర్ అలా చెప్పాడేంటి? డబ్బు తీసుకున్నా వెయ్యి వెయ్యనివ్వకుండా కాలం గడిపేస్తా రన్నాడే.

...

...

కొన్ని క్షణాల అనంతరం మెత్తటి చేతులు కుశలవరావు శరీరాన్ని చుట్టేసాయి. కాంచనజంగ శిఖరం మీద ప్రశాంత సమయంలో వుండే నిశ్శబ్దం ఆ తరువాత సన్నని శబ్దంలా మొదలై జలపాతపు హోరులా వృద్ధి చెంది



కర్ణకఠోరంగా మారిన ప్రళయ ఝుంఝుఝూమారుతంలా తుఫాను అక్కడే కొన్ని నిముషాలు ఆ గదిలోకి వచ్చి దర్శించి వెళ్ళాయి.

తుఫాను వెలిసిన తర్వాత తను చేసిన నష్టాన్ని కళ్ళారా చూసుకుని సంతోషించినట్టు కుశలవరావు సంతోషించాడు. తుఫాను ధాటికి గురైన ప్రీతమ్ కళ్ళు తెరిచి మెల్లగా చుట్టూ చూసింది.

ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్
కథ మూడవ పేజీ
చదువుతున్నారు



అప్పుడు పడింది పిడుగులాంటి ఒక మాట ఆమె నోటివెంట.

"నాకు పెళ్ళయింది. నీకు అయిందా!"

కుశలవరావు మంచంమీద నుంచి క్రిందపడినంత పనయింది. ఈమె సంసారా! సీనియర్ చెప్పినదాని ప్రకారం వెలకోసం అలివలే నటించే వెలయాలు కాదా?

"ఏం చెప్పాలో తెలియలేదు కుశలవరావుకు. నీకు పెళ్ళయింది నాకు తెలుసు. ఆ అనుభవమే చెబుతోంది" ఆమె మళ్ళీ అంది.

"అవును నాకు పెళ్ళయింది. మరి మరి నువ్వు..

"నీ సందేహం నాకర్థమైంది. పెళ్ళయిన అమ్మాయి ఇలా చెయ్యడం ఆశ్చర్యంగా వుందికదూ. నువ్వెందుకు ఇలా చేసావు....

నిజం చెప్పాలంటే ఇదో ఎడ్వెంచర్... అంతే.

నాక్కూడా మంచి ఉద్యోగం వుంది. కొత్త రుచులు కావాలి. డబ్బున్న మగాడు ఇలా అనుకుంటే తప్పులేదు. అలాగే నాకూనూ. ఐ వాన్ట్ డిఫరెంట్ టేస్ట్. వెరైటీ ఈజ్ స్పైస్ ఆఫ్ లైఫ్."

సీనియర్ చెప్పినది మళ్ళీ తప్పయింది అనుకున్నాడు కుశలవరావు. బట్టలు సరిచేసుకుని ఇద్దరూ బైటకు వచ్చారు.

సాయంత్రం వరకూ ఇద్దరూ తిరిగారు. డిన్నర్ ఇంపీరియల్ హోటల్లో ప్రీతమ్ బిల్లు పే చేసింది. రెండువందల నలభై రూపాయల అరవై పైసలు పన్నులతోసహా..

మళ్ళీ హోటల్‌కు వచ్చారు.

ఇద్దరి మధ్యా మరీ చనువు ఎక్కువైంది. మరోమారు తుఫాను ఎదుర్కొన్నారు ఇద్దరూ.

రాత్రి పదిన్నర ప్రాంతంలో ప్రీతమ్ కుశలవరావుకు టాటా చెప్పి వెళ్ళిపోయింది. వెళుతూ వెళుతూ అంది—

"ఇది మనిద్దరి మధ్య వుండాలి బాబు మషాయ్. నేను మీ బెంగాల్ రాను. నువ్వు పంజాబ్ రావనుకుంటాను. వచ్చినా నిన్ను నేను చూసినా, నన్ను నువ్వు చూసినా మనం ఒకరికొకరు తెలియం. వుయ్ ఆర్ టోటల్ స్ట్రేంజర్స్"

కుశలవరావు ఆటో ఎక్కి రాత్రి పదకొండున్నరకు ఇంటికి వచ్చాడు.

సీనియర్ ఇంకా మేల్కొనే వున్నాడు.

"ఏం బ్రదర్ నే చెప్పినవన్నీ కరెక్టేనా"

"అన్నీ తప్పు అని జరిగింది చెప్పాడు.

నువ్వు బెంగాలీవని చెప్పావా?

తెలుగువాడివని చెప్పొద్దన్నావు కదా?

"అవునవును. ఎనివే చాలా అదృష్టవంతుడివి. కానీ ఖర్చు లేదు. పైగా లేతకొబ్బరిలాంటి పిల్ల" అసూయగా అన్నాడు సీనియర్.

అక్కడున్న మూడు నెలలూ కుశలవరావు మళ్ళీ ప్రీతమ్ కోసం చూసాడు. ఎక్కడా కనపడలేదు.

ట్రైనింగ్ అయిన తర్వాత హైదరాబాద్ తిరిగొచ్చాడు. ఒకసారి ఇంటికి వెళ్దామని విజయవాడ వెళ్ళి రేపల్లె వెళ్ళే బస్సెక్కాడు అక్కడ...

వెనుక ఆడవాళ్ళ సీట్లో నిండుగా పొందికగా తల దించుకుని వక్కపొడి నములుతున్న ప్రీతమ్.

"ప్రీతమ్" గట్టిగా అరవబోయి నోరునొక్కుకున్నాడు కుశలవరావు.

బస్సు దిగి ఇంటికి వెళ్ళినా ఎవరితో మాట్లాడినా అన్నం తింటున్నా పడుకుంటున్నా ఒకటే ప్రశ్న. ఈ తెలుగమ్మాయి ఎందుకలా నాటకమాడింది.

వారంరోజులు ఆలోచించినా సమాధానం దొరకలేదు. తిరిగి వెళ్ళిపోయేరోజు బస్సులో తక్కున సమాధానం తట్టింది.

"ఈ అమ్మాయి కూడా నాలాగే ఎడ్వెంచర్ కోరుకుంది. ప్రికాషన్‌గా బెంగాలీవాడి నెన్నుకుంది."

ఉద్యోగం చేస్తూ తనలాగే ఢిల్లీ వచ్చి వుంటుంది. రూములోనో హాస్టల్‌లోనో, స్నేహితులతో వూరు చూస్తానని చెప్పి తనతో వచ్చి వుంటుంది.

కుశలవరావు మనస్సులో ఒక్క ఆలోచన నీటి బుడగలా లేచి ఆరిపోయింది.

ఈమె ఎవరో ఇన్వెస్టిగేట్ చేస్తే?!!

... వద్దు ఏ బంధువుల అమ్మాయో, స్నేహితుడి భార్యో, తనకు తెలియని తన దగ్గర వాళ్ళ అమ్మాయో — అయితే! ... వద్దు వద్దు... 'వుయ్ ఆర్ టోటల్ స్ట్రేంజర్స్!' అనుకున్నాడు కుశలవరావు.

వచ్చేవారం
మరో సెంటర్ సెన్సేషన్

*